www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి


8978701613,7013016545

సంపుటి - 2 సంచిక -347 సోమవారం 10 మార్చి 2025 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు -6 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Districts

CHAMPIONS

# ఛాంపియన్స్ ట్రోఫీ విజేత టీమిండియా...









**ఫైనల్లో కివీస్ మటాష్**

**4 వికెట్ల తేడాతో ఇండియా విన్**

**252 పరుగుల టార్గెట్ ను 49 ఓవర్లలో కొట్టేసిన రోహిత్ సేన**

**రాణించిన హిట్ మ్యాన్...**

**కీలక ఇన్నింగ్స్ ఆడిన శ్రేయస్ అయ్యర్, కేఎల్ రాహుల్**

**మార్చి 9 ప్రజావినికిడి:**
రోహిత్ శర్మ నాయకత్వంలోని టీమిండియా ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీలో విజేతగా నిలిచింది. ఇవాళ దుబాయ్ లో న్యూజిలాండ్ తో జరిగిన ఫైనల్లో టీమిండియా 4 వికెట్ల తేడాతో విజయకేతనం ఎగురవేసింది. కివీస్ నిర్దేశించిన 252 పరుగుల లక్ష్యాన్ని టీమిండియా మరో ఓవర్ మిగిలుండగానే ఛేదించింది. కోహ్లీ తప్ప మిగతా ప్రధాన బ్యాటర్లందరూ రాణించిన వేళ... 49 ఓవర్లలో 6 వికెట్లకు 254 పరుగులు చేసి ఛాంపియన్స్ ట్రోఫీలో ఛాంపియన్ గా నిలిచింది. చివర్లో రవీంద్ర జడేజా విన్నింగ్ షాట్ గా బౌండరీ కొట్టడంతో టీమిండియా ఆటగాళ్ల డ్రెస్సింగ్ రూం నుంచి మైదానంలోకి పరుగులు తీశారు.
ఈ మ్యాచ్ లో న్యూజిలాండ్ ఆటను కూడా తక్కువ చేయలేం. ఆ జట్టు సాధించింది 251 పరుగులే అయినప్పటికీ, ఆ స్కోరును కాపాడుకునేందుకు చివరి వరకు పట్టువిడవకుండా పోరాడింది.
అయితే, భారత బ్యాట్స్ మెన్ పట్టుదల ముందు కివీస్ ఎత్తుగడలు పనిచేయలేదు. టీమిండియా ఇన్నింగ్స్ చూస్తే... కెప్టెన్ రోహిత్ శర్మ ముందుండి ఇన్నింగ్స్ నడిపించాడు. హిట్ మ్యాన్ 83 బంతుల్లో 7 ఫోర్లు, 3 సిక్సులతో 76 పరుగులు చేశాడు. మరో ఓపెనర్ శుభ్ మన్ గిల్ 31 పరుగులు చేయగా... మాంచి ఫామ్ లో ఉన్న శ్రేయస్ అయ్యర్ 62 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్సులతో 48 పరుగులు చేశాడు. అక్షర్ పటేల్ 29, కేఎల్ రాహుల్ 34 (నాటౌట్), జడేజా 9 (నాటౌట్) తలో చేయి వేసి టీమిండియాను గెలుపు తీరాలకు చేర్చారు. కివీస్ బౌలర్లలో మిచెల్ శాంట్నర్ 2, మైకేల్ బ్రేస్వెల్ 2, కైల్ జేమీసన్ 1, రచిన్ రవీంద్ర 1 వికెట్ తీశారు.
కాగా, ఈ టోర్నీలో టీమిండియా ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోలేదు. అంతేకాదు, టోర్నీలో ఒక్కసారి కూడా టాస్ గెలవకుండానే ఏకంగా టైటిల్ నెగ్గడం విశేషం.

# బలహీనవర్గాలకే

**మూడు ఎమ్మెల్సీ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించిన టీడీపీ**

**ఐదు ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు**

**మార్చి 20న పోలింగ్**

**టీడీపీ ఎమ్మెల్సీ అభ్యర్థులుగా బీదా రవిచంద్ర, కావలి గ్రీష్మ, బీటీ నాయుడు**



అమరావతి **మార్చి 9** ప్రజావినికిడి:
ఏపీలో ఐదు ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ స్థానాలకు మార్చి 20న ఎన్నికలు జరగనున్న సంగతి తెలిసిందే. పొత్తులో భాగంగా జనసేనకు 1, బీజేపీకి 1 ఎమ్మెల్సీ స్థానం కేటాయించిన టీడీపీ... మిగిలిన 3 ఎమ్మెల్సీ స్థానాలకు నేడు అభ్యర్థులను ప్రకటించింది. బీదా రవిచంద్ర, కావలి గ్రీష్మ, బీటీ నాయుడులను టీడీపీ ఎమ్మెల్సీ అభ్యర్థులుగా సీఎం చంద్రబాబు ఖరారు చేశారు. ఈ ముగ్గురిలో ఒకరు ఎస్సీ కాగా, ఇద్దరు బీసీ సామాజిక వర్గానికి చెందినవారు.
శ్రీకాకుళంకు చెందిన కావలి గ్రీష్మ మాజీ స్పీకర్ ప్రతిభా భారతి కుమార్తె. ఇక, నెల్లూరు జిల్లాకు చెందిన బీదా రవిచంద్ర మొదటి నుంచి పార్టీకి నమ్మకంగా సేవలందిస్తున్నారు. బీటీ నాయుడు కర్నూలు జిల్లా బీసీ సామాజిక వర్గానికి చెందిన నేత.కాగా, జనసేన నుంచి నాగబాబు ఎమ్మెల్సీ అవకాశం దక్కించుకున్న సంగతి తెలిసిందే. ఆయన ఇటీవలే నామినేషన్ కూడా వేశారు.

# అభ్యర్థులు ఖరారు

**ఎంఎల్ఏ కోటా ఎంఎల్సిఅభ్యర్థులుగా**

**అద్దంకి దయాకర్,విజయశాంతి, శంకర్ నాయక్**

**అభ్యర్థులఎంపికలో సామాజిక సమతూకం**

**బిఆర్ఎస్ అభ్యర్థిగా దాసోజు**

**శ్రవణ్, సిపిఐ అభ్యర్థిగా నెల్లికంటి**

**సత్యం యాదవ్ నేడు నామినేషన్ల దాఖలు**

**నల్లగొండ జిల్లాకునాలుగు ఎంఎల్సిలు**



హైదరాబాద్ **మార్చి 9** ప్రజావినికిడి:
తెలంగాణలో కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థులను ఆ పార్టీ అధిష్ఠానం ఖరారు చేసింది. నాలుగు స్థానాల్లో ఒక స్థానాన్ని సీపీఐకి కేటాయించింది. మిగిలిన మూడు స్థానాలకు కాంగ్రెస్ అభ్యర్థులుగా అద్దంకి దయాకర్, శంకర్ నాయక్, విజయశాంతి పేర్లను ఖరారు చేసినట్టు ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ఓ ప్రకటనలో తెలిపారు. ఎమ్మెల్యేల కోటా నుంచి ఐదు ఎమ్మెల్సీల ఎన్నికకు ఈ నెల 10వ తేదీలోగా నామినేషన్లు దాఖలు చేయాల్సి ఉంది. ఎమ్మెల్యేల సంఖ్యాబలం ఆధారంగా మూడు కాంగ్రెస్‌కు, ఒకటి బిఆర్ఎస్ కు వస్తాయి. ఐదో స్థానం కోసం ఎంఐఎంతోపాటు మరికొన్ని ఓట్లు అవసరమవుతాయి. బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన వారు ఓట్లువేస్తే కాంగ్రెస్‌కు నాలుగో సీటు లభించే అవకాశం ఉన్నా సుప్రీంకోర్టులో కేసు నేపథ్యంలో ఈ ఎమ్మెల్యేలు ఎలాంటి వైఖరి తీసుకుంటారన్నది చూడాల్సి ఉంది. అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు తమకు ఎమ్మెల్సీ స్థానం ఇవ్వాలని సీపీఐ కోరింది.

## టీటీడీ ఆస్థాన సంగీత విద్వాంసుడు గరిమెళ్ల బాలకృష్ణ మృతి

**తిరుపతిలో గుండెపోటుతో మరణించిన గరిమెళ్ల**

**గరిమెళ్ల వయసు 76 సంవత్సరాలు**

**ప్రగాఢ సానుభూతి తెలిపిన టీటీడీ చైర్మన్**



2లో

# నేటినుంచే పార్లమెంటు


**మణిపూర్‌లో రాష్ట్రపతి పాలనకు లోక్‌సభ ఆమోదం కోరనున్న అమిత్ షా**

**మణిపూర్, వక్ఫ్ బిల్లుపై సర్కారును నిలదీయనున్న ప్రతిపక్షాలు**

**నియోజకవర్గాల పునర్విభజన, త్రిభాషా సూత్రంపైనా ఆందోళన**

న్యూఢిల్లీ, **మార్చి 9** ప్రజావినికిడి:
పార్లమెంటు రెండో విడత బడ్జెట్ సమావేశాలు వాడీవేడిగా జరగనున్నాయి. సోమవారం నుంచి ప్రారంభమయ్యే సమావేశాలు రణరంగాన్ని తలపించే అవకాశాలు ఉన్నాయి. అధికార బీజేపీ, ప్రతిపక్ష సభ్యుల మ?ధ్య తొలి రోజు నుంచే వాగ్యుద్ధాలు జరగనున్నాయి. హింసాకాండతో అతలాకుతలమైన మణిపూర్‌లో విధించిన రాష్ట్రపతి పాలనకూ కేంద్ర హోంమంత్రి అమిత్ షా సోమవారమే లోక్‌సభ ఆమోదముద్ర కోరనున్నారు

మిగతాది 2లో...



# సహాయక చర్యల్లో పురోగతి

**ఎస్ఎల్బీసీ టన్నెల్ నుంచి ఎట్టకేలకు ఒక మృతదేహం వెలికితీత**

**గత నెల 22న ఎస్ఎల్బీసీ టన్నెల్ వద్ద ప్రమాదం**

**8 మంది గల్లంతు**

**16 రోజులుగా కొనసాగుతున్న రెస్క్యూ ఆపరేషన్**



హైదరాబాద్ **మార్చి 9** ప్రజావినికిడి:
ప్రమాదం జరిగిన 16 రోజులకు ఎట్టకేలకు ఎస్ఎల్బీసీ టన్నెల్ నుంచి ఒక మృతదేహాన్ని వెలికితీశారు. మృతదేహం బాగా కుళ్లిపోయి నుజ్జునుజ్జయిన స్థితిలో ఉంది. ఆ మృతదేహం టన్నెల్ బోరింగ్ మెషీన్ ఆపరేటర్ గురుప్రీత్ సింగ్ ది అని భావిస్తున్నారు. అయితే, అతడి కుటుంబ సభ్యులు గుర్తించిన తర్వాత ఓ నిర్ధారణకు రానున్నారు. కాగా, మృతుడి కుటుంబానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూ.25 లక్షలు అందించనున్నట్టు తెలుస్తోంది. టన్నెల్ నుంచి వెలికితీసిన మృతదేహాన్ని నాగర్ కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. టన్నెల్ ప్రమాదంలో మొత్తం 8 మంది గల్లంతైన సంగతి తెలిసిందే.

# అభ్యర్థులు ఖరారు

(మొదటి పేజీ తరువాయి)

సీపీఐ అగ్ర నాయకత్వం కూడా కాంగ్రెస్ ముఖ్య నాయకులతో మాట్లాడారు. దీంతో ఆ పార్టీకి ఒక స్థానం కేటాయించారు. అభ్యర్థి ఎంపికపై ఇప్పటికే సీపీఐ రాష్ట్ర కార్యవర్గం చర్చిస్తోంది. ఆ పార్టీ తరపున ఎమ్మెల్సీ ఆశావహుల్లో నెల్లికంటి సత్యం యాదవ్, చాడ వెంకటరెడ్డి ఉన్నారు. సీపీఐ అభ్యర్థిని ప్రకటించే అవకాశముంది.మూడు స్థానాలకు ఎమ్మెల్సీ అభ్యర్థులను ప్రకటించిన టీడీపీ : టీడీపీ లో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపిక విషయంలో ఉత్కంఠకు తెరపడింది. పార్టీ అధినేత, సీఎం చంద్రబాబు నాయుడు తీవ్ర కసరత్తు తర్వాత మూడు స్థానాలకు ఎమ్మెల్సీ అభ్యర్థులను ప్రకటించారు. కావలి గ్రీష్మ(ఎస్సీ), బీద రవిచంద్ర (బీసీ), బీటీ నాయుడు (బీసీ)కు అవకాశం కల్పించారు. సోమవారంతో నామినేషన్ గడువు ముగియనుండటంతో ఎంపికైన అభ్యర్థులు తమ నామినేషన్ పత్రాలను సిద్ధం చేసుకుంటున్నారు.

# నేటినుంచే పార్లమెంటు

(మొదటి పేజీ తరువాయి)

ఆ తర్వాత ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మణిపూర్‌కు సంబంధించి బడ్జెట్ ప్రతిపాదనలను ప్రవేశపెట్టబోతున్నారు. ఇక ప్రతిపక్షాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్న వక్ఫ్ బిల్లు కూడా ఈ సమావేశాల్లోనే పార్లమెంట్ ముందుకు రానుంది. మణిపూర్‌లో రెండేళ్లుగా జరుగుతున్న హింసను అదుపు చేయలేక.. గత నెలలో ముఖ్యమంత్రి బీరేన్ సింగ్‌తో రాజీనామా చేయించి, రాష్ట్రపతి పాలన విధించాల్సి రావడంపై ప్రతిపక్షాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. మణిపూర్‌లో హింసాకాండ ఆగకపోవడంపై సర్కారును నిలదీయనున్నాయి. మరోవైపు వక్ఫ్ బిల్లును పరిశీలించేందుకు వేసిన సంయుక్త పార్లమెంటు కమిటీ (జేపీసీ)లో తమ అభ్యంతరాలను తిరస్కరించి కేవలం ఎన్డీయే సభ్యుల ఆమోదంతో బిల్లుకు ఆమోదముద్ర వేసినందుకు ప్రతిపక్ష సభ్యులు గత సమావేశాల్లోనే గందరగోళం సృష్టించారు.

ప్రతిపక్షాలు ఎంత గొడవ చేసినా సాధ్యమైనంత త్వరలో వక్ఫ్ బిల్లును చట్టం చేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు పార్లమెంట్ వ్యవహారాల మంత్రి కిరెణ్ రిజిజు ఇప్పటికే ప్రకటించారు. ఇండియా కూటమి పార్టీలన్నీ వక్ఫ్ బిల్లును వ్యతిరేకించేందుకు వ్యూహ రచన చేస్తాయని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ ప్రకటించారు. సోమవారం రాజ్యసభలో రైల్వే సవరణ బిల్లు, సహకార సంఘాల్లో పనిచేసే వ్యక్తులకు తగిన శిక్షణను అందించేందుకు త్రిభువన్ సహకారీ బిల్లును కూడా ప్రవేశపెట్టనున్నారు. మరోవైపు నియోజకవర్గాల పునర్విభజన, త్రిభాషా సూత్రం ద్వారా హిందీని దక్షిణాదిపై రుద్దడం, భారత్‌పై అమెరికా టారిఫ్‌లు విధించడంపై కూడా ప్రతిపక్షాలు ప్రభుత్వాన్ని నిలదీసేందుకు సిద్ధంగా ఉన్నాయి. జనాభా ప్రాతిపదికన పునర్విభజన చేపట్టరాదని డీఎంకే సహా పలు పార్టీలు డిమాండ్ చేయనున్నాయి.

# ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్‌కు అస్వస్థత

న్యూఢిల్లీ, **మార్చి 9** ప్రజావినికిడి:

ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ అస్వస్థతకు గురయ్యారు. శనివారం అర్ధరాత్రి దాటాక ఆయనకు ఛాతీ నొప్పి రావడంతో కుటుంబ సభ్యులు, వ్యక్తిగత సిబ్బంది హుటాహుటిన ఢిల్లీలోని ఎయిమ్స్ ఆస్పత్రికి తలించినట్టు సంబంధిత వర్గాలు తెలిపాయి. కార్డియాలజీ విభాగాధిపతి డాక్టర్ రాజీవ్ నారంగ్ ఆధ్వర్యంలో క్రిటికల్ కేర్ యూనిట్ (సీసీయూ)లో వైద్య సేవలు అందిస్తున్నట్లు ఆ వర్గాలు పేర్కొన్నాయి. ఆదివారం ప్రధాని మోదీ ఎయిమ్స్‌కు వెళ్లి ధన్‌ఖడ్‌ను పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను అడిగి సమాచారం తెలుసుకున్నారు. ఆ తర్వాత ధన్‌ఖడ్ ఆరోగ్యంగా ఉండాలని, ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా సైతం ఆస్పత్రికి వెళ్లి ధన్‌ఖడ్‌ను పరామర్శించారు.

# టీటీడీ ఆస్థాన సంగీత విద్వాంసుడు గరిమెళ్ల బాలకృష్ణ మృతి

సంగీత దిగ్గజం, ప్రముఖ గాయకుడు, టీటీడీ ఆస్థాన సంగీత విద్వాంసుడు గరిమెళ్ల బాలకృష్ణ ప్రసాద్ కన్నుమూశారు. ఆయన వయసు 76 సంవత్సరాలు. తిరుపతిలోని తన స్వగృహంలో గరిమెళ్ల బాలకృష్ణ ప్రసాద్ గుండెపోటుతో తుదిశ్వాస విడిచారు. గరిమెళ్ల మృతిపై టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు స్పందించారు. గరిమెళ్ల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుకుంటున్నానని వెల్లడించారు. సంప్రదాయ సంగీత ప్రపంచానికి గరిమెళ్ల మృతి తీరని లోటు అని పేర్కొన్నారు. తిరుమల తిరుపతి దేవస్థాన విద్వాంసుడిగా గరిమెళ్ల విశేష సేవలందించారని బీఆర్ నాయుడు కొనియాడారు. వెయ్యికి పైగా అన్నమాచార్య సంకీర్తనలకు స్వరకల్పన చేసిన ఘనత గరిమెళ్ల సొంతం అని కీర్తించారు. వినరో భాగ్యము విష్ణు కథ, జగడపు చనువుల జాజర, పిడికిత తలంబ్రాల పెండ్లి కూతురు వంటి సుప్రసిద్ధ అన్నమాచార్య కీర్తనలకు ఆయన స్వరాలు సమకూర్చారని వివరించారు. సంప్రదాయ, కర్నాటక, లలిత, జానపద సంగీతంలోనూ ఆయన ప్రసిద్ధులు అని బీఆర్ నాయుడు వివరించారు

# భారత్‌కు యుద్ధ ముప్పు

## ఆర్మీ చీఫ్ కీలక వ్యాఖ్యలు

న్యూఢిల్లీ, **మార్చి 9** ప్రజావినికిడి:

రెండు పొరుగు దేశాల నుంచి ఏకకాలంలో భారత్‌కు యుద్ధ ముప్పు పొంచివుందంటూ ఆర్మీ చీఫ్ ఉపేంద్ర ద్వివేది కీలక వ్యాఖ్యలు చేశారు. ఒక జాతీయ మీడియా సంస్థ నిర్వహించిన కార్యక్రమంలో ఆయన సైనిక సన్నద్ధత, సరిహద్దుల వెంబడి పరిస్థితులు, బంగ్లాదేశ్ అంశం తదితర అంశాలపై అడిగిన ప్రశ్నలకు సమాధానమిచ్చారు.



భారత్‌కు వ్యతిరేకంగా చైనా, పాకిస్థాన్‌లు కుమ్మక్కవుతున్నాయని ఆయన నర్మగర్భంగా వ్యాఖ్యానించారు. ఉగ్రవాదానికి కేంద్ర బిందువు అయిన పాక్, మన పొరుగున ఉన్న ఏ దేశంతోనైనా సన్నిహిత సంబంధాలు పెట్టుకోవడం ఆందోళనకరమని అన్నారు. ఎందుకంటే ఆ దేశాన్ని కూడా పాక్ ఉగ్రవాద చర్యలకు ఉపయోగించుకునే అవకాశం ఉండటమేనని పేర్కొన్నారు.చైనాలో తయారైన సైనిక ఉత్పత్తులను పాక్ వినియోగిస్తోందని, కుమ్మక్కుకు సంబంధించి నేడున్న పరిస్థితి ఇది అని ఆయన అన్నారు. ఆ రెండు దేశాల మధ్య కుట్రపూరిత సంబంధాలు ఉన్నాయన్న వాస్తవాన్ని భారత్ అంగీకరించక తప్పదని స్పష్టం చేశారు. బంగ్లాదేశ్‌కు సంబంధించి ఇప్పుడే ఒక నిర్ణయానికి రావడం తొందరపాటు అవుతుందని అన్నారు. అయితే, భారత్ - బంగ్లాదేశ్‌ల మధ్య సైనిక బంధం బలంగానే ఉందని ఆయన పేర్కొన్నారు.

# వేసవి ఆరంభంలోనే మండుతున్న ఎండలు..

విశాఖపట్నం, మార్చి 9: దేశవ్యాప్తంగా వాతావరణంలో అనేక మార్పులు వస్తున్నాయి. ఏటేటా నిపుణుల అంచనాలకు భిన్నంగా రికార్డుస్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. వేడి వాతావరణం, రోజుల తరబడి వడగాడ్పులు కొనసాగుతున్నాయి. ఈ ఏడాది వేసవి మరింత వేడిగా ఉంటుందని ఇప్పటికే భారత వాతావరణ శాఖ (ఐఎండీ) ప్రకటించింది. అయితే పెరుగుతున్న ఎండలు, వడగాడ్పులపై పసిఫిక్ మహాసముద్రంలో కొనసాగుతున్న 'లానినా' ప్రభావం ఉండబోదని నిపుణులు అంచనా వేస్తున్నారు. లానినాతో పసిఫిక్ మహాసముద్రంలో చల్లగా ఉండే ఉపరితల ఉష్ణోగ్రతల ప్రభావంతో దేశంలో వేసవి కొంత చల్లగా ఉంటుందన్న అంచనాలకు భిన్నంగా ప్రస్తుతం అనేక ప్రాంతాల్లో ఎండలు మండుతున్నాయి. సాధారణంకంటే ఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదు, తీవ్రమైన దీర్ఘకాల వేడి తరంగాలతో 1901 నుంచి ఇప్పటి వరకు ఈ ఏడాది ఫిబ్రవరి అత్యంత వేడి నెలగా నమోదైంది. ఈసారి వెచ్చని శీతాకాలం, తక్కువ వ్యవధిలో వసంతకాలం కొనసాగిందని ముంబై ఐఐటీ చెందిన సెంటర్‌ఫర్ క్లైమేట్ స్టడీస్ అసోసియేట్ ప్రొఫెసర్ అర్పితా పేర్కొన్నారు.




**లానినా కాలపరిమితి స్వల్పమే: డబ్ల్యూఎంవో**

సాధారణంగా లానినా ఉంటే చల్లని వాతావరణం, ఎల్‌నినో కొనసాగితే వేడి వాతావరణం నెలకొంటాయి. అయితే వాతావరణంలో మార్పుల ప్రభావంతో లానినా కొనసాగినా.. వేడి ప్రభావం కనిపిస్తుందని మరికొందరు నిపుణులు అభిప్రాయపడ్డారు. గతేడాది ఆగస్టు, సెప్టెంబరు నెలల్లో ఏర్పడాల్సిన లానినా ఒకింత ఆలస్యంగా డిసెంబరులో వచ్చిందని ప్రపంచ వాతావరణ సంస్థ (డబ్ల్యూఎంవో) పేర్కొంది. ప్రస్తుత లానినా కాలపరిమితి స్వల్పమేనని, వచ్చే నెలాఖరుకు పసిఫిక్ మహాసముద్రంలో తటస్థ పరిస్థితులు ఏర్పడతాయని తాజాగా వెల్లడించింది. కాగా, గతేడాది దేశంలో రోజుల తరబడి వడగాడ్పులు కొనసాగాయని నిపుణులు గుర్తుచేస్తున్నారు. గాంధీనగర్ ఐఐటీ ప్రొఫెసర్ విమల్ మిశ్రా మాట్లాడుతూ.. వాతావరణ మార్పుల ప్రభావంతో గతనెల నుంచి దేశంలో వెచ్చని వాతావరణం చూస్తున్నామని, వచ్చే రెండు, మూడు నెలల్లో వడగాడ్పుల తీవ్రతను చవిచూస్తామని ఆందోళన వ్యక్తంచేశారు. ప్రస్తుతం కొనసాగుతున్న బలహీనమైన లానినా ఉపశమనం కలిగించకపోవచ్చని ఆయన వ్యాఖ్యానించారు.

రాష్ట్రంలో ఎండలు మండిపోతున్నాయి. ఆదివారం నంద్యా ల జిల్లా ఆలమూరులో 40.3, కర్నూలు జిల్లా లద్దగిరిలో 39.6, కడప జిల్లా నల్లచెరువుపల్లిలో 39.4, శ్రీసత్యసాయి జిల్లా కుటగుల్ల, పెనుగొండలో 38.9 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మరికొన్ని మండలాల్లో వడగాడ్పులు వీచాయి. సోమవారం అల్లూరి జిల్లా చింతూరు, కూనవరం, వరరామచంద్రాపురం మండలాల్లో తీవ్ర వడగాడ్పులు, మన్యం, అల్లూరి, ఏలూరు జిల్లాల్లోని కొన్ని మండలాల్లో వడగాడ్పులు వీస్తాయని విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరించింది.

# కేంద్రీయ విద్యాలయాల్లో సీటు దక్కాలంటే అర్హతలు, మార్గదర్శకాలు

**హైదరాబాద్ :** కేంద్రీయ విద్యాలయాల్లో సీట్ల భర్తీ కోసం నోటిఫికేషన్ జారీ అయింది. 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి కేంద్రీయ విద్యాలయ సంఘటన్ అర్హతలు.. దరఖాస్తు విధానం గురించి స్పష్టత ఇచ్చింది. 11వ తరగతి వరకు ప్రవేశాలు కల్పించనుండగా ఒకటో తరగతిలో ప్రవేశాలకు మాత్రమే ఆన్?లైన్?లో దరఖాస్తు అవకాశం కల్పించింది. మిగిలిన తరగతుల్లో ప్రవేశాలకు విద్యాలయా లకు వెళ్లి నేరుగా దరఖా స్తులు సమర్పించాలి.విద్యార్థుల వయో పరిమితి పైన నోటిఫికేషన్ లో స్పష్టత ఇచ్చారు.తాజా నోటిఫికేషన్‌కేంద్రీయ విద్యాలయాల్లో 2025-26 అడ్మిషన్లకు నోటిఫికేషన్ జారీ చేసింది. ఒకటో తరగతిలో చేరేందుకు మార్చి 31వ తేదీ నాటికి ఆరు నుంచి 8 ఏళ్ల మధ్యలో వయసు ఉన్న విద్యార్థులు అర హ్హులుగా పేర్కొన్నారు. జనన, కుల ధ్రువీకరణ పత్రాలు తప్పనిసరి. దరఖాస్తులను పరిశీలించి, లాటరీలో ఎంపికైన విద్యార్థుల వివ రాలను విద్యాలయం సంఘటన్ నేరుగా ఆయా కేవీఎస్?లకు అందజేస్తుంది. మిగిలిన తరగతుల్లో ప్రవేశాలకు విద్యాలయాలకు వెళ్లి నేరుగా దరఖాస్తులు సమ ర్పించాలి.




ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలకు లాటరీ పద్ధతిలో సీట్ల కేటాయించనున్నారు. తొలి జాబితా ఈనెల 25న, రెండో జాబితా ఏప్రిల్?2న, మూడో జాబితా ఏప్రిల్?7న ఉంటుంది.వీరికి ప్రాధాన్యతఇక, అడ్మిషన్లలో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలు, మాజీ సైనిక ఉద్యోగుల పిల్లలకు ప్రథమ ప్రాధాన్యం ఉంటుంది. ఆ తర్వాత కేంద్ర ప్రభుత్వ అనుబంధ సం స్థల ఉద్యోగుల పిల్లలకు ద్వితీయ, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలకు తృతీయ ప్రాధాన్యం కల్పిస్తారు. రాష్ట్ర ప్రభుత్వ అనుబంధ సంస్థల ఉద్యోగుల చిన్నారులకు నాలుగో ప్రాధాన్యం ఉంటుంది. విద్యాహక్కు చట్టం కింద 10 సీట్లు పాఠశాలకు ఐదు కిలోమీటర్ల పరిధిలోని వారు అర్హులుగా పేర్కొన్నారు. కేంద్రీయ విద్యాలయాల్లో 1 నుంచి 11వ తరగతి వరకు ప్రవేశాలకు రిజర్వేషన్ ఎస్సీ 15 శాతం, ఎస్టీ 7.5 శాతం, ఓబీసీ 27 శాతం, దివ్యాంగులకు 3 శాతం ఉంటుంది.ఎంపిక ఇలారెండో తరగతిలో ప్రవేశానికి 7-9 ఏళ్లు, 3, 4వ తరగతుల విద్యార్థులకు 8-10ఏళ్ల వయస్సు, 5వ తరగతికి 9-11, ఆరుకు 10-12గా వెల్లడించారు. అదే విధంగా 7వ తరగతికి 11-13, 8వ తరగతికి 12-14, 9వ తరగతికి 13-15, 10వ తరగతికి 14-16 ఏళ్ల మధ్య ఉండాలని నోటిఫి కేషన్ లో స్పష్టం చేసారు. రిజర్వుడ్ కేటగిరీ విద్యార్థులకు వయోపరిమితిలో సడలింపు ఇస్తా రు. కేంద్రీయ విద్యాలయాల్లో ప్రతి తరగతికి రెండు సెక్షన్లు, ప్రతి సెక్షన్‌కు 40 సీట్ల చొప్పున 80 మందికి ప్రవేశం ఉంటు ందని వివరించారు.ఒకటో తరగతిలో ప్రవేశాలకు ఆన్‌లైన్ లాటరీ సిస్టమ్ ద్వారా ఎంపిక చేయనుండగా 2నుంచి 8వ తం`గతి వర కు ప్రాధాన్యతల ఆధారంగా సీట్లు కేటాయిస్తారు.

# ఇక కన్ఫామ్ టికెట్ ఉంటేనే రైల్వే కీలక నిర్ణయం

**ఢిల్లీ:**రైల్వే శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. ప్రయాణీకుల రద్దీకి అనుగుణంగా తీసుకోవాల్సిన చర్యల పైన ఉన్నత స్థాయి సమీక్ష జరిగింది. ఢిల్లీలో జరిగిన తొక్కిసలాట.. పలువురు ప్రాణాలు కోల్పోవ టంతో తక్షణ చర్యల పైన రైల్వే శాఖ ఫోకస్ చేసింది. మంత్రి అశ్వినీ వైష్ణవ్ కీలక సమీక్ష చేసారు. అందులో భాగంగా రైల్వే స్టేషన్లలో ప్రధాన రైళ్లు వచ్చే వేళ.. అధికంగా రద్దీగా ఉండే స్టేషన్లుగా దేశ వ్యాప్తంగా గుర్తించిన 60 స్టేషన్లలో ఒక ప్లాట్ ఫాం పైకి అనుమతించే విషయంలో నిర్ణయం తీసుకున్నారు.కన్ఫామ్ టికెట్ ఉంటేనేఇకపై కన్ఫామ్ టికెట్ ఉన్న ప్రయా ణికులను మాత్రమే ప్లాట్‌ఫామ్‌పైకి అనుమతించనున్నారు. దేశంలో అతిపెద్దవైన 60 రైల్వే స్టేషన్లలో ఈ విధానాన్ని అమలు చేయనున్నారు. స్టేషన్లలో రద్దీని తగ్గించడంతో పాటు ప్రయా ణికుల భద్రతను నిర్ధారించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు రైల్వే అధికారులు వెల్లడించారు. ప్రయాణీకులను సాగన ంపేం దుకు కోసం బంధువులు, మిత్రులు ప్రధాన స్టేషన్లలో పెద్ద సం ఖ్యలో వస్తున్న విషయాన్ని రైల్వే



అధికారులు వివరించారు. దీని కారణం గా అసలైన ప్రయాణీకులకు ఇబ్బందులు ఎదురవు తున్నాయనే అంశం పైన ఈ సమీక్ష లో చర్చ జరిగింది. దీంతో, ఈ నిర్ణయం తీసుకున్నారు.ఈ స్టేషన్లలో అమలుదేశ వ్యాప్తంగా రద్దీ ఎక్కువగా ఉండే 60 ప్రధాన రైల్వే స్టేషన్లలో ఈ విధానం ముందుగా అమలు చేయాలని డిసైడ్ అయ్యారు. ఢిల్లీ, ముంబాయి, చెన్నై, బెంగళూరు సిటీ, ఛత్రపతి రైల్వే స్టేషన్ తో పాటుగా పలు ముఖ్యమైన జంక్షన్లు అందులో ఉన్నాయి. ప్లాట్ ఫాం మీదకు ప్రయాణీకులను మాత్రమే అమలు చేయనున్నారు. ఇక, వారితో వచ్చే వారికి ప్లాట్ ఫాం మీదకు అనుమతించరు. స్టేషన్ ప్రాంగణంలోనే వారికి వీడ్కోలు పలకాల్సి ఉంటుంది. తొలి విడతలో ఈ 60 స్టేషన్లలో అమలు ప్రక్రియ పరిశీలించిన తరువాత విడతల వారీ గా దేశ వ్యాప్తంగా అమలు చేయాలని రైల్వే శాఖ భావిస్తోంది.కీలక నిర్ణయాలుఇదే సమీక్షలో మరి కొన్ని కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఎంపిక చేసిన స్టేషన్లలో ప్లాట్ ఫాంల పైన రద్దీని పర్యవేక్షించి.. నియంత్రించేందుకు సీసీ కెమే రాలతో పాటుగా ప్రత్యేకంగా కంట్రోల్ రూమ్ లు ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. ప్లాట్ ఫాం ల పైన సమన్వయం కోసం స్టేషన్లలో పని చేసే రైల్వే సిబ్బందిని అదనంగా నియమించనున్నారు. ఈ నిర్ణయాలు తక్షణం అమల్లోకి తీసు కురావాలని డిసైడ్ అయ్యారు. దీంతో, ఇక ఈ 60 రైల్వే స్టేష న్లలో కన్ఫర్మ్ టికెట్ ఉంటేనే ప్లాట్ ఫాం పైకి ఎంట్రీ దక్కనుంది.

# బిసిలహక్కులను కాలరాయడమే బిఆర్ఎస్, బిజెపి లక్ష్యం

## మార్కండేయ భవననిర్మాణానికి రూ.కోటి -పద్మశాలీ మహాసభలో సిఎం రేవంత్

ప్రజావినికిడి హైదరాబాద్/నాంపల్లి:

బీసీ రిజర్వేషన్ల పెంపు కత్తి ప్రధాని నరేంద్ర మోడీ మెడకు చుట్టుకుంటుందని బీజేపీ నేతలు భయపడుతున్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. తప్పు ఎక్క డ జరిగిందో నిరూపించమంటే ఎవరూ ముందుకు రావట్లేదని అసహనం వ్యక్తం చేశారు. లక్షమంది ఎన్యూమరేటర్లను నియమించి పకడ్బందీగా కులగణన సర్వే నిర్వహించి బీసీల సంఖ్య 56.33 శాతం గా తేల్చామని, అయితే సర్వే తప్పులతడక అని కొం దరు విమర్శిస్తున్నారని,సర్వేలో ఉన్న తప్పేంటో చూపించమంటే అసెంబ్లీలో బీజేపీ, బీఆర్ఎస్ తోక ముడిచాయని రేవంత్ రెడ్డి అన్నారు. కుల గణన నచ్చని వారే సర్వేపై విమర్శలు చేస్తున్నారని సీఎం మండిపడ్డారు. హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో ఆదివారం అఖిల భారత 8వ పద్మశాలీల మహాసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించి చూపిస్తామన్నారు.

తమ లెక్కలపై బీఆర్ఎస్ బీజేపీలు విమర్శలు చేయడం కాదని ఎక్కడ తప్పులు ఉన్నాయో చూపించాలని అసెంబ్లీలో సవాల్ విసిరితే తోకముడిచారన్నారు. బలహీన



వర్గాలకు 42 శాతం రిజర్వేషన్లు చట్టబద్ధమైతే అది కేంద్రంలో నరేంద్ర మోడీ మెడ మీద కత్తిలా మారుతుందని, అందుకే బీఆర్ఎస్, బీజేపీ కలిసి తొండి విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. బీసీల హక్కులను కాలరాయడమే బీఆర్ఎస్, బీజేపీ లక్ష్యమని మండిపడ్డారు. చివరగా 1939లో కుల గణన జరిగిందని, మళ్లీ ఇప్పటి వరకు జరగలేదని గుర్తు చేశారు. మండల్ కమిషన్ వేసి బీసీలకు రిజర్వేషన్లు పెంచింది కాంగ్రెస్ ప్రభుత్వమని పేర్కొన్నారు. కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు భారత్ జోడో యాత్ర చేసిన రాహుల్ గాంధీ ఈ యాత్రలో దేశంలోని బలహీన వర్గాల కష్టాలను చూశారని.. అందుకే కులగణన చేసి జనాభా దామాషా ప్రకారం బీసీలకు న్యాయం చేయాలనేది రాహుల్ గాంధీ ఆశయమని తెలిపారు. అధికారంలోకి వస్తే బలహీన వర్గాల రిజర్వేషన్లు పెంచుతామని రాహుల్ గాంధీ చెప్పారని, దానికి మొదటి పునాది రాయి తెలంగాణలో పడిందని అన్నారు. పద్మశాలీలు త్యాగంలో ముందుంటారని, కొండా లక్ష్మణ్ బాపూజీ ఇందుకు ఉదాహరణ అని అన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ కోసం పదవి త్యాగం చేసి ప్రత్యేక రాష్ట్రం కోసం నిలబడ్డాడని గుర్తు చేశారు. ఓ వ్యక్తి తెలంగాణ కోసం పార్టీ పెడితే ఆయనకు సొంత కుటుంబ సభ్యులే మద్దతు ఇవ్వలేదని, అలాంటిది ఆ పార్టీకి కొండా లక్ష్మణ్ బాపూజీ సపోర్ట్ చేశారని అన్నారు. నీడనిచ్చిన ఆయనను తెలంగాణ వచ్చిన తర్వాత నిలువనీడ లేకుండా చేశారని ఫైర్ అయ్యారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్న పదేండ్లు కొండా లక్ష్మణ్ బాపూజీకి సరైన గౌరవం ఇవ్వలేదని, చివరకు ఆయన చనిపోతే కూడా మాజీ సీఎం కేసీఆర్ చూసేందుకు వెళ్లలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే టైగర్ నరేంద్రను ధృతరాష్ట్ర కౌగిలిలో ఖతం చేశారని విమర్శించారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక
సోమవారం 10 మార్చి 2025

# విజ్ఞాన నిలయాలే గ్రంథాలయాలు..

**కేశంపేట మండలం పాపిరెడ్డి గూడ లో లైబ్రరీ ఏర్పాటుకు భూమి పూజ..**

**భూమి పూజ నిర్వహించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..**


**భూమి పూజ కార్యక్రమంలో మాజీ మండల జడ్పిటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి..**





ప్రజావినికిడి,(షాద్ నగర్):
విజ్ఞాన సమూపార్జనకు ఏకైక నిలయం గ్రంథాలయం.వివిధ రకాల పుస్తకాలతో గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయడం వలన గ్రంథాలయాలకు వచ్చి చదువుకునే వారికి చాలా సౌలభ్యంగా ఉంటుందని, సమాచారం అంతా ఒక్కచోటే క్రోడీకృతమై ఉంటుందని, తద్వారా విజ్ఞాన సముపార్జనకు గ్రంథాలయాలు చాలా దోహదం చేస్తాయని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. కేశంపేట మండలం పాపిరెడ్డి గూడెం నూతన గ్రంథాలయ భవన నిర్మాణం కోసం భూమి పూజ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్వయంగా పలుగు పట్టి భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ భూమి పూజ కార్యక్రమంలో కేశంపేట మండలం మాజీ జడ్పిటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా విశాల శ్రవణ్ రెడ్డి మాట్లాడుతూ, పాపిరెడ్డి గూడ లో గ్రంథాలయ నిర్మాణం పనులు ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని, గ్రంథాలయాలు ఏర్పాటు వలన ప్రజలందరికీ ఒకే చోట చదువుకోవడానికి అన్ని రకాల పుస్తకాలు లభిస్తాయని,తద్వారా ప్రజలందరిలో విజ్ఞానం పెరుగుతుందని అన్నారు.అలాగే నిరక్షరాసులకు కూడా చదువుకోవాలనే తపన పెరుగుతుందని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలతో పాటు పాపిరెడ్డి గూడ గ్రామస్తులు పాల్గొన్నారు.

## బండారి లక్ష్మణ్ చిత్రపటానికి బండి సంజయ్ తో కలిసి శ్రద్ధాంజలి ఘటించిన శ్రీవర్ధన్ రెడ్డి..




ప్రజావినికిడి, (మహబూబ్ నగర్ ):బిజెపి రాష్ట్ర కోశాధికారి బండారి శాంతి కుమార్ నాన్న బండారి లక్ష్మణ్ పరమపదించారు.వారి చిత్రపటానికి కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తో కలిసి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి,అందే బాబయ్య శ్రద్ధాంజలి ఘటించారు.ఈ కార్యక్రమం లో మనోహర్ రెడ్డి,నాగు రావు నాముజి, శ్రీనివాస్ రెడ్డి కుమారు శుభాష్,సంగప్ప,సత్యం యాదవ్ తదితర ముఖ్య నేతలు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగ నిర్వహించిన శ్రీ లక్ష్మినర్సింహా స్వామి బ్రహ్మోత్సవాలలో పాల్గొన్న బిజెపి నేతలు..

**అతిపురాతనమైన మహిమగల ఆలయం లక్ష్మినర్సింహా స్వామి ఆలయం..**

**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి..**

**ఎడ్లబండ్ల లాగుడు పోటీలను ప్రారభించిన శ్రీవర్ధన్ రెడ్డి,అందే బాబయ్య..**

ప్రజావినికిడి,(షాద్ నగర్):
బైర్కాన్ పల్లి గ్రామంలో 300 సంవత్సరాల పురాతనమైన శ్రీ లక్ష్మీనర్సింహా స్వామి ఆలయం లో అంగరంగ వైభవంగ నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాలలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి,అందే బాబయ్య పాల్గొని,ఎడ్లబండ్ల లాగుడు పోటీలను ప్రారంభించారు.వారితో పాటు ప్రశాంత్ ముదిరాజ్,వెంకటేష్ యాదవ్,కుమ్మరి నర్సింహా,కృష్ణయ్య,కుమార్,శ్రీను,శివలింగం మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, హిందూ దేవాలయాలు ఉన్నందు వల్లనే సనాతన ధర్మం పరిరక్షింపబడుతుందని అన్నారు .
ప్రతీ హిందువు సనాతన హిందూ ధర్మం కోసం మన సంస్కృతి కోసం పాటు పడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు,ఆలయ కమిటీ సభ్యులు,భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




## మార్షల్ ఆర్ట్స్ ద్వారా స్వరక్షణ, యుద్ధ నైపుణ్యం సాధ్యం..

**మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్..**

**కొత్తూరులో నిర్వహించిన ఓపెన్ మార్షల్ ఆర్ట్స్ కరాటే చాంపియన్ షిప్ విజేతలకు**

**బహుమతులను ప్రధానం చేసిన అంజయ్య యాదవ్..**



ప్రజావినికిడి,(కొత్తూరు):
మార్షల్ ఆర్ట్స్ ద్వారా స్వరక్షన,యుద్ధ నైపుణ్యం పెంపొందుతుందని మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ అన్నారు.ఆదివారం కొత్తూరు మండల కేంద్రంలో నిర్వహించిన ఓపెన్ మార్షల్ ఆర్ట్స్ కరాటే ఛాంపియన్ షిప్ పోటీలలో గెలుపొందినవిజేతలకు బహుమతులను ప్రధానం చేసిన అనంతరం మాట్లాడారు.ప్రాచీన కాలం నాటి నుంచి మార్షల్ ఆర్ట్స్ తో మానవునికి సంబంధాలు ఉన్నాయని,ఒక్కో దేశంలో ఒక్కో పేరుతో మార్షల్ ఆర్ట్స్ లో శిక్షణ పొందుతుంటారని చెప్పారు.నేటితనం చిన్నారులు,యువత కచ్చితంగా మార్షల్ ఆర్ట్స్ లో ప్రావీణ్యం ఉండాలని, చదువుతోపాటు మార్షల్ ఆర్ట్స్ లో కూడా శిక్షణను పొందాలని సూచించారు.మార్షల్ ఆర్ట్స్ పై వివిధ ప్రాంతాలలో, గ్రామాలలో శిక్షణ ఇవ్వడం సంతోషకరమని అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా బాలబాలికలు ఈ విద్యలో శిక్షణ పొందుతే స్వీయ రక్షణ తో పాటు సంపూర్ణ ఆరోగ్యాన్ని సాధించుకోవచ్చని తెలిపారు.కొత్తూరు మండల కేంద్రంలో మార్షల్ ఆర్ట్స్ పోటీలో నిర్వహించడం సంతోషకరమని, నిర్వాహకులను అభినందించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు దేవేందర్ యాదవ్,ఎమ్మె సత్యనారాయణ, నతరాజ్,కౌన్సిలర్లు రాజేందర్ గౌడ్, యాదయ్య, బాలరాజు,శ్రీశైలం,రవి నాయక్,రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ బండ మల్లన్న దేవాలయం బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..



**ప్రజావినికిడి,(నందిగామ):** నందిగామ మండలంలోని దేవుని మామిడిపల్లి గ్రామంలో శ్రీ బండ మల్లన్న దేవాలయం బ్రహ్మోత్సవాల్లో షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జంగ నర్సింహులు,మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్,నరసప్ప గూడమాజీ సర్పంచ్ కృష్ణ,మాజీ ఎంపీటీసీ కుమార స్వామి గౌడ్,కొమ్ము కృష్ణ,నవీన్ గౌడ్,దర్శన్,అనిల్ రెడ్డి,శేఖర్ రెడ్డి,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## హిందూ ముస్లింల సఖ్యతకు రూపమే ఇఫ్తార్

**కింగ్ ఫంక్షన్ హాల్ లో ఇఫ్తార్ విందు..**

**ఇఫ్తార్ విందును ఏర్పాటు చేసిన గౌస్ జానీ..**

**గజ మాలతో ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డిని సన్మానించిన మైనారిటీ సోదరులు..**

**ముఖ్య అతిథులుగా హాజరైన హాజరైన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్..**

**ఇఫ్తార్ విందులో బిఆర్ఎస్ నాయకులు..**



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
హిందూ ముస్లింల సఖ్యతకు రూపమే ఇస్తారు విందు అని ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి అన్నారు. దేశంలోని ముస్లిం సోదరులందరూ రంజాన్ పండుగ సందర్భంగా పురస్కరించుకొని పండుగ కంటే ముందు 30 రోజులు నెలవంక దర్శనం తర్వాత ప్రతిరోజు ఉపవాసం ఉంటూ భగవంతునికి ప్రార్ధనలు చేస్తూ ఉపవాస దీక్షలను పాటిస్తుంటారు.30 రోజులపాటు ప్రతిరోజు సాయంత్రం ప్రార్థనల తర్వాత సూర్యాస్తమయం తర్వాత పండ్లు ఫలాలతో ఉపవాస దీక్షను విరమిస్తారు. షాద్ నగర్ పట్టణంలో ఆదివారం రోజు కింగ్ ప్యాలెస్ ఫంక్షన్ హాల్ లో బిఆర్ఎస్ యువ నాయకుడు గౌస్ జానీ ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవులు పాల్గొన్నారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డిని మైనార్టీ సోదరులు భారీ గజమాలతో సన్మానించి సత్కరించారు.ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్సీ మాజీ ఎమ్మెల్యే ఇరువురు ముస్లిం సోదరులచే పండ్లు ఫలాలు తినిపించి ఉపవాస దీక్షను విరమింపజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,30 రోజులపాటు కఠినంగా ఉపవాస దీక్షలు చేసి నిరంతరము ఆ భగవంతుని ప్రార్థనలో ఉండి,యధావిధిగా తమ రోజువారి కార్యకలాపాలు నిర్వహించడం చాలా కష్టతరమైన పని అని, అందులోనూ చిన్నపిల్లలతో పాటు మహిళలు పెద్దలందరూ కూడా ఉపవాస దీక్షలో ఉండడం,ముస్లిం సోదరులకు ఎలాంటి అవరోధాలు లేకుండా 30 రోజులపాటు నిర్విఘ్నంగా వారి ఉపవాస దీక్షలో కొనసాగాలని వారిరువురూ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమం లో మాజీ మున్సిపల్ చైర్మన్ నరేందర్,సీనియర్ నాయకులు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్, వంకాయల నారాయణరెడ్డి,మాజీ



జడ్పీ వైస్ ఛైర్మన్ ఈట గణేష్,మాజీ వైస్ చైర్మన్ నటరాజ్, మాజీ కౌన్సిలర్లు బిఆర్ఎస్ నాయకులు కానుగు అనంతయ్య, యుగంధర్, వెంకట్రామిరెడ్డి,బచ్చలి నరసింహా,శ్రీనివాస్ గౌడ్,ఈశ్వర్ రాజు,చెట్ల నరసింహా,పిల్లి శేఖర్,వగ్గు కిషోర్, సుధీర్,రవి యాదవ్, నంద కిషోర్,జూపల్లి శంకర్,చిన్న యాదగిరి,నందిగామ శ్రీనివాస్,భిక్షపతి తదితరులు,ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## బండి సంజయ్ కుమార్ ని ఘనంగా స్వాగతించిన నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి,అందే బాబయ్య..





ప్రజావినికిడి,(షాద్ నగర్): కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆదివారం రోజు మహబూబ్ నగర్ వెళ్తుండగా షాద్ నగర్ పట్టణం కేశంపేట బైపాస్ దగ్గర బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి,అందే బాబయ్య ఘనంగా స్వాగతించారు.వారితో పాటు వంశీ కృష్ణ,చెట్ల వెంకటేష్,మల్చలం మురళి,ప్రశాంత్ ముదిరాజ్, నర్సింహా,మల్చలం రాము,గజ్జల ప్రవీణ్,వినోద్ నాయక్,రఘు గౌడ్,కాసోజు శివ,సాయి గౌడ్,గట్టొజీ విజయ్,గూడాల రమేష్,గోపాల్,శ్రీనాథ్,రామకృష్ణ,రవి నాయక్ మరియు తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

## మంఖల్ చౌరస్తాలో ఎం ఎస్ ఫిట్నెస్ జిమ్ ను ప్రారంభించిన

**అందెల శ్రీరాములు యాదవ్.. మున్సిపల్ బిజెపి అధ్యక్షులు బరిగెల హేమలత రాజు గౌడ్..**





ప్రజావినికిడి,(మహేశ్వరం):మార్చి 09,
ప్రతి ఒక్కరి ఫిట్నెస్ కోసం జిమ్ అవసరం అని అందెల శ్రీరాములు యాదవ్ అన్నారు.మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపాలిటీలోని మంఖల్ చౌరస్తాలో గుండ్యాల శ్రీకాంత్ శశి నూతన ఎం.ఎస్ ఫిట్నెస్ జిమ్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులు, మాజీ చైర్మన్ బరిగెల హేమలత రాజు గౌడ్ తో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా శ్రీరాములు ఎం.ఎస్ ఫిట్నెస్ జిమ్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ప్రతి ఒక్కరి ఆరోగ్యం కోసం ఫిట్నెస్ కోసం జిమ్ అవసరమని ప్రతి ఒక్కరు జిమ్ ను ఉపయోగించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు శివకుమార్ గౌడ్,రాజమోని రాజు ముదిరాజ్,బాకీ విలాస్,బీజేవైఎం అధ్యక్షులు బరిగెల రాకేష్ గౌడ్,బిజెపి సీనియర్ నాయకులు ఆంజనేయులు, కుక్కల కృష్ణ, దొంత్రమోని రాజు, బరిగెల శ్రీధర్,జిల్లా దిశా కమిటీ సభ్యులు అంబోజి శ్రీనివాస్, సోషల్ మీడియా కన్వీనర్ షాపురం ప్రశాంత్,బిజెపి బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.

# ఫేస్.2 నందు ఉన్న గ్రౌండ్ నందు ప్లే గ్రౌండ్ నిర్మిస్తా..

## .ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి..



**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):**
వనస్థలిపురం డివిజన్ పరిధిలోని ఫేస్.2 నందు ఉన్న గ్రౌండ్ నందు కొన్ని రోజులుగా కొందరు పార్క్ కావలని మరికొందరు ప్లే గ్రౌండ్ కావాలని అడగడం జరుగుతున్న నేపథ్యంలో ఆదివారం రోజు ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి అట్టి ప్రదేశంలో స్థానిక కాలనీవాసులు యువతచే సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.దానిలో భాగంగా కొందరు కాలనీవాసులు ఇట్టి స్థలంలో పార్క్ నిర్మించాలని,యువత ప్లే గ్రౌండ్ నిర్మించాలని కోరడం జరిగింది.కాలనీవాసులు మాట్లాడుతూ,ఇట్టి పార్క్ నందు రాత్రిపూట మద్యం తాగుతూ నానా హంగామా చేస్తున్నారు అని ఆరోపించారు.అలాగే ఎక్కడెక్కడ నుంచి వచ్చి ఇక్కడ క్రికెట్ ఆడుతూ పక్కఇంటి అద్దాలు ద్వంసం చేయడం జరుగుతుందని అన్నారు.అలాగే కొన్ని కొన్ని సందర్భాల్లో పెద్ద,పెద్ద శబ్దాలు పెట్టి నానా హంగామా చేస్తున్నారు అని తెలిపారు.కావున ఇట్టి స్థలంలో పార్క్ నిర్మించాలని కోరారు.అనంతరం సుధీర్ రెడ్డి మాట్లాడుతూ,అట్టి గ్రౌండ్ సమీపంలో దాదాపు 50 అడుగుల దూరంలో జయశంకర్ పార్క్ ఉంది.100 అడుగుల దూరంలో పోలీస్ స్టేషన్ వెనుకా పార్క్ ఉంది.150 అడుగుల దూరంలో రైతు బజార్ దగ్గర అతి పెద్ద పార్క్ ఉంది.నేను గతంలోనే దూరద్రుష్టితో ఆలోచించి 8 సంవత్సరాల వయస్సు నుంచి 80 సంవత్సరాల వయస్సు గలా అందరూ ఉత్సాహంగా,ఆరోగ్యకరంగా ఉండాలని నియోజకవర్గ పరిధిలో అనేక పార్కులు చేయించడం జరిగింది.అట్టి పార్కుల్లో నేడు చాలామందికి ఉపయోగపడుతున్నాయి.అలాగే నేటి యువత ఆడుకోవడానికి ప్లే గ్రౌండ్స్ ఎక్కడ లేని కారణంగా ప్లే గ్రౌండ్స్ నిర్మించాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది.యువతకు ప్లే గ్రౌండ్స్ కావాలనే ఉద్దేశ్యంతో ముందుకు సాగడం జరుగుతుంది.దానిలో భాగంగా అట్టి ఫేస్.2 నందు ప్లే గ్రౌండ్ నిర్మిద్దాం అని అనుకోవడం జరిగింది.కొంతమంది చిల్లరదొంగలు వారి రాజకీయ మనుగడ కోసం మిమ్మల్ని తప్పుదోవ పట్టిస్తూన్నరని అన్నారు.సుధీర్ రెడ్డి కి వ్యతిరేకంగా మాకు మద్దతు పలకాలని చేయడం జరుగుతుందని అన్నారు.ప్రజలు కూడా గమనించాలి.కావున ఇట్టి ప్రదేశంలో యువత కోసం ఎట్టి పరిస్థితుల్లో ప్లే గ్రౌండ్ నిర్మిస్తామని తెలిపారు.ఈ స్థలంలో రాత్రిపూట యువత మద్యం సేవిస్తున్న విషయం ఇప్పుడే మా దృష్టికి మీరు తీసుకొనిరావడం జరిగింది.కావున వెంటనే ఈ స్థలంలో సీ.సీ.కెమెరాల ఎర్పాటు చేసి అట్టి కనెక్షన్ పోలీస్ స్టేషన్ కు అనుసంధానం చేయడం జరుగుతుందని అన్నారు.అలాగే క్రికెట్ బాల్ బయట పడకుండా ఉండడానికి గ్రిల్స్ ఎత్తు పెంచి,చుట్టుపక్కల జాలి ఎర్పాటు చేస్తామని అన్నారు.ఇవన్నీ చేశాకే ప్లే గ్రౌండ్ పనులు ప్రారంభిస్తామని తెలిపారు.యువత చేడు అలవాట్లకు పోకుండా ఉండాలని అన్నారు.ఇప్పటినుంచి అట్టి ప్రదేశంలో ఎవరయినా మద్యం తాగితే ఎంతటివారైనా ఉపేక్షించబోమని హెచ్చరించారు.అలాగే మహిళల కోసం క్రికెట్ నెట్ ఎర్పాటు చేస్తామని,అలాగే కొంతమేర వాకింగ్ ట్రాక్ కూడా నిర్మిస్తామని హామీ ఇచ్చారు.మీకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పటిష్ట చర్యలు తీసుకుంటామని తెలిపారు.మాకు ఎవరిపైన వ్యతిరేకత లేదని అందరూ సమానంగా ఉండాలని కోరారు.ముఖ్యంగా యువతను దృష్టిలో పెట్టుకొని ప్లే గ్రౌండ్ ఎర్పాటు చేసి వారి యొక్క భవిష్యత్తు కోసం మీ యొక్క సహాయసహకారాలు అందించాలని కోరడం జరుగుతుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో వనస్థలిపురం డివిజన్ మాజీ కార్పొరేటర్ జిట్టా రాజశేఖర్ రెడ్డి,సంజయ్ కుమార్,శివశంకర్,మిట్టా రామ్మోహన్ కాలనీవాసులు జగదీష్,ప్రవీణ్,అశోక్ కుమార్ గౌడ్,బీరప్ప,శోభ,అనుప్ కుమార్ యువత తదితరులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టం (2005) ను నీరుగారుస్తున్న ప్రభుత్వం..

### రాష్ట్ర కమీషన్ ను తక్షణమే ఏర్పాటు చేయాలి..

### ఆర్ టి ఐ రక్షక్ తెలంగాణ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ రాపోలు లింగస్వామి..



**ప్రజావినికిడి,(సైదాబాద్):**
సమాచార హక్కు చట్టం రాష్ట్ర కమిషన్ ను తక్షణమే నియామించాలని ఆర్ టి ఐ రక్షక్ తెలంగాణ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ రాపోలు లింగస్వామి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఆదివారం సైదాబాద్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో సమాచార హక్కు చట్టం (2005) రాష్ట్ర కమిషన్ పదవికాలం ముగిసి రెండు సంవత్సరాలవుతున్నా కానీ రాష్ట్ర ప్రభుత్వం కమిషన్ ను ఏర్పాటు చేయడంలో నిర్లక్ష్యం వ్యవహారిస్తోందని దీంతో చట్టం నిరుగారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.కమిషన్ ఏర్పాటు చేయకపోవడంతో దరఖాస్తులు వేళల్లో పెండింగ్ లో ఉన్నాయన్నారు.సమాచార కమిషన్ లేకపోవడంతో ప్రజా సమాచార అధికారులు,మొదటి అప్పిలేట్ అధికారులు దరఖాస్తు దారులు కోరిన సమాచారాన్ని గడువులోపల సమాచారాన్ని అందిచడంలో నిర్లక్ష్యం వహించే అవకాశం ఉందన్నారు.ప్రజలు కోరిన సమాచారం సకాలంలో అందకపోవడంతో చట్టం పై ప్రజలకు విశ్వాసం పోయే అవకాశం ఉందన్నారు.చట్టాన్ని పక్కాగా, పారదర్శకంగా అమలు అయ్యేలా ప్రభుత్వం చొరవ తీసుకోవాలని తెలిపారు.గత రెండు సంవత్సరాలుగా కమిషన్ ఏర్పాటు చేయకపోవడంతో కాళీ కుర్చీలు దర్శనమిస్తున్నాయని,సమాచార హక్కు చట్టం ప్రజల చేతిలో ఉన్నటువంటి వజ్రాయుధం లాంటి చట్టాన్ని ప్రజలకు చట్టంపై నమ్మకం కలిగేలా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# లయోలా మోడల్ హై స్కూల్ వారి 35వ వార్షికోత్సవం..



ప్రజావినికిడి,(హయత్ నగర్): ఆదివారం రోజు కుంట్లూరు లోని లయోలా మోడల్ హై స్కూల్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన 35వ వార్షికోత్సవ కార్యక్రమంలో రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు సామ రంగారెడ్డి అలాగే బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి మరియు హయత్ నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి హాజరు కావడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ కొత్త రవీందర్ గౌడ్,చైతన్య, పార్టీ నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి,సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# చలాసాని కళ్యాణ మండపాన్ని ప్రారంభించినఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి..





ప్రజావినికిడి,(రంగా రెడ్డి):
ఆదివారం రోజు తుర్క యాంజాల్ మున్సిపాలిటీ పరిధిలో ఎన్ ఎస్ ఆర్ నగర్ కాలనీలో నూతనంగా నిర్మించిన చలాసాని కళ్యాణ మండపాన్ని ప్రారంభించిన గౌరవ ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి..ఈ కార్యక్రమం లో రాష్ట్ర రోడ్డు డవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి,కళ్యాణ మండపం నిర్మాణ దాత శ్రీ చలాసాని రాజేంద్ర ప్రసాద్,స్థానిక మున్సిపల్ పార్టీ ప్రెసిడెంట్ కొత్త కుర్మ మంగమ్మ,మాజీ కౌన్సిలర్లు రేవల్లే హరిత యాదగిరి,కాకుమాను సునీల్,కోషిక ఐలయ్య,బొక్క రవీందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొత్త కుర్మ శివ కుమార్, గుండ్లపల్లి దన్ రాజ్ గౌడ్,సామ భీమ్ రెడ్డి, కుంట గోపాల్ రెడ్డి, పూజారి శంకర్ గౌడ్, పరుచూరి రాజాబాబు,ఓర్సు శ్రీనివాస్,పన్నాల మధు సూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చేనేత రుణాల మాఫీ




హైదరాబాద్ **మార్చి 9** ప్రజావినికిడి:
చేనేత కార్మికుల రుణాల మాఫీ చేస్తూ నేతన్నలకు ప్రజాపాలన ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు లక్ష రూపాయలలోపు రుణాలు కలిగి ఉన్న చేనేత కార్మికుల రుణాలను మాఫీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు(జీవోనెం.56) జారీచేసింది. ఈ సందర్భంగా చేనేత, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ చేనేత పరిశ్రమకు పునర్జీవం కోసం ప్రభుత్వం ప్రయత్నాలు చేపట్టిందని, అందులో భాగంగా తొలిదశలో నేతన్నలకు ఉన్న లక్ష లోపు రుణాలను మాఫీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిపారు. గత ప్రభుత్వంలో చిన్నచూపుకు గురైన చేనేత రంగాన్ని ఏడాది కాలంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం తిరిగి గాడిలో పెట్టేందుకు అనేకమైన విధానపరమైన నిర్ణయాలు తీసుకున్నట్లు మంత్రి తెలిపారు. చేనేత ఉత్పత్తులను ప్రభుత్వమే కొనుగోలు చేయడం ద్వారా నేతన్నలకు నిరంతర ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నామని,దీంతో వారి జీవనోపాధి మెరుగుపడడమే కాకుండా చేనేత పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వ నిర్ణయం దోహదం చేస్తుందన్నారు. చేనేత రంగంలో వస్తున్న సాంకేతిక అంశాలను ఎప్పటికప్పుడు అప్ గ్రేడ్ చేసుకునేవిధంగా కొండ లక్ష్మణ్ బాపూజీ ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్‌లూమ్ టెక్నాలజీ సంస్థను ఏర్పాటుచేసుకోవడంతో పాటు వేములవాడ, రాజన్న సిరిసిల్ల జిల్లాలో యార్న్ డిపో స్థాపించి వాటికి రూ.50 కోట్ల కార్పస్ ఫండ్ మంజూరు చేసిన విషయాన్ని మంత్రి తుమ్మల గుర్తు చేశారు. అదేవిధంగా తెలంగాణ చేనేత అభయహస్త పథకం అమలుచేయడానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. నేతన్న చేయూత పథకం ద్వారా రూ,290.09 కోట్లతో 36,133 మంది చేనేత కార్మికులకు లబ్ధి చేకూర్చామని, టెస్కో సంస్థకు రూ.494.48 కోట్లు విడుదల చేసి చేనేత సహకార సంఘాలు, ఎస్ఎస్ఐ, మాక్స్ సంస్థలకు పెండింగ్ చెల్లింపులు చేశామని మంత్రి వివరించారు.

# బండ మల్లన్న మా అందరినీ చల్లంగా చూడన్నా..

### మామిడిపల్లి గ్రామంలో బండ మల్లన్న స్వామి వారి కళ్యాణ మహోత్సవం..

### కళ్యాణ మహోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి..



**ప్రజావినికిడి,(నందిగామ):**
బండ మల్లన్న ఆదిదేవుడు అందరి దేవుడు.బండ మల్లన్న జాతర మహోత్సవాలు ఇది నెల ఆరవ తేదీ నుండి పదవ తేదీ వరకు ఘనంగా జరుగుతున్నాయి. బండ మల్లన్న జాతర బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆదివారం రోజు మల్లన్న కళ్యాణోత్సవం జరిగింది.బండ మల్లన్న కళ్యాణ ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డిని దేవస్థాన యాజమాన్య కమిటీ అదేవిధంగా గ్రామస్తులు సాదరంగా ఆహ్వానించి సన్మానించారు.బండ మల్లన్న కళ్యాణ మహోత్సవంలో ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి కళ్యాణ మహోత్సవం సందర్భంగా జరుగు ప్రత్యేక పూజల్లో పాల్గొని,అనంతరం ఆయన కూడా ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా పురోహితులు ఆయనకు వేద మంత్రోచ్చరణాలతో కూడిన ఆశీర్వచనాలు అందజేసి,తీర్థ ప్రసాదాలు కూడా అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి మాట్లాడుతూ ఆది దేవుని కళ్యాణం లోక కళ్యాణం కొరకై, ప్రజా సంక్షేమం కొరకై, ప్రజల కోరికలు నెరవేర్చుట కొరకై, అన్ని రకాల అన్ని వర్గాల ప్రజలు సుఖసంతోషాలతో వెలుగొందాలని, అన్ని వర్గాల ప్రజలకు ఏ రకమైన ఆటంకాలు లేకుండా నిర్విఘ్నంగా పనులు నెరవేరాలని, దానితోపాటు గ్రామ అభివృద్ధి కూడా జరగాలని ఆకాంక్షిస్తూ చేస్తున్న కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగగా సాగిందని, అందరి కోరికలు నెరవేరాలని గ్రామం సంపూర్ణ అభివృద్ధి జరిగి ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మామిడిపల్లి ఎంపీటీసీ కట్న మాదవి రవీందర్, బిఆర్ఎస్ నాయకులు శేఖర్ పంతులు,మాదేవ్ పూర్ రవిందర్ రెడ్డి,కాకునూర్ మాజీ సర్పంచ్ శేఖర్ రెడ్డి,ఉపసర్పంచ్ హన్మంత్ రెడ్డి బిఆర్ఎస్ నాయకులు, వెంకటేష్ రెడ్డి,ప్రతాప్ రెడ్డి,రఘుపతి రెడ్డి,రవిందర్ రెడ్డి, పురుషోత్తంరెడ్డి,అశ్రఫ్,మొయినోదిన్, కుమరి కృష్ణయ్య, శ్రీనివాస్ రెడ్డి,ప్రభాకర్ రెడ్డి,జగన్ రెడ్డి,పురుషోత్తం రెడ్డి,అబ్బాస్,కారె శ్రీకాంత్,వెంకట్ రెడ్డి,సాయి రెడ్డి,దినేష్, శివచారి,రెబెల్ చిట్టీ, తేజ,క్రిష్ణ,సుదీర్,గుట్ట రాజు, మధు,తదితరులు పాల్గొన్నారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613




# మన చాంపియన్స్



హైదరాబాద్ **మార్చి 9** ప్రజావినికిడి:

భారత్ తీన్‌మార్. ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీని ముచ్చటగా మూడోసారి ముద్దాడింది. ఆదివారం దుబాయ్‌లో జరిగిన టైటిల్ పోరులో న్యూజిలాండ్‌ను చిత్తు చేసిన భారత్ 4 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. భారత స్పిన్నర్ల మాయతో తొలుత న్యూజిలాండ్ 251/7 పరుగులు చేయగా.. లక్ష్యాన్ని భారత్ 6 వికెట్లు కోల్పోయి ఛేదించింది. 2002, 2013 తర్వాత 2025లో చాంపియన్స్ ట్రోఫీని భారత్ సొంతం చేసుకుంది.

చాంపియన్స్ ట్రోఫీ వేటలో పుష్కర కాల నిరీక్షణకు తెరపడింది. 2013లో చివరగా టైటిల్ సాధించిన భారత్.. 2017లో ఫైనల్‌కు చేరినా ట్రోఫీకి అడుగు దూరంలోనే ఆగిపోయింది. 2025లో గ్రూప్ దశ నుంచి అజేయ రికార్డుతో దండయాత్ర చేసిన టీమ్ ఇండియా 12 ఏండ్ల తర్వాత చాంపియన్స్ ట్రోఫీని మళ్లీ సొంతం చేసుకుంది.

నవతెలంగాణ-దుబాయ్

ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీలో భారత్ చరిత్ర సృష్టించింది. అత్యధిక సార్లు ఈ టైటిల్‌ను సాధించిన జట్టుగా నిలిచింది. ఆదివారం దుబాయ్‌లో జరిగిన టైటిల్ పోరులో న్యూజిలాండ్‌పై భారత్ ఘన విజయం సాధించింది. సవాల్‌తో కూడిన 252 పరుగుల లక్ష్యాన్ని భారత్ అలవోకగా ఛేదించింది. ఛేదనలో మొనగాడు విరాట్ కోహ్లి (1) నిరాశపరిచినా..

## చాంపియన్స్ ట్రోఫీకి మూడో ముద్దు
## చాంపియన్స్ ట్రోఫీ విజేత టీమ్ ఇండియా
## ఫైనల్లో న్యూజిలాండ్‌పై 4 వికెట్లతో గెలుపు
## ఛేదనలో రోహిత్ శర్మ, శ్రేయస్ మెరుపులు

ఛేదనలో కెప్టెన్ రోహిత్ శర్మ (76) దంచికొట్టాడు. పవర్‌ప్లేలోనే ఎదురుదాడి మొదలెట్టిన రోహిత్ శర్మ ఐదు ఫోర్లు, మూడు సిక్సర్లతో 41 బంతుల్లోనే అర్ధ సెంచరీ సాధించాడు. శుభ్‌మన్ గిల్ (31, 50 బంతుల్లో 1 సిక్స్) రోహిత్‌కు చక్కటి సహకారం అందించాడు. ఓపెనర్ల మెరుపులతో తొలి వికెట్‌కు భారత్‌కు 105 పరుగులు జోడించింది. ఇక కివీస్‌కు కష్టమే అనుకున్న తరుణంలో వరుస వికెట్లు భారత్‌ను ఒత్తిడిలో పడేశాయి. విరాట్ కోహ్లి (1), శుభ్‌మన్, రోహిత్ శర్మలు 17 పరుగుల వ్యవధిలో పెవిలియన్‌కు చేరారు.

ఆదుకున్న శ్రేయస్కఠిన పరిస్థితుల్లో క్రీజులోకి వచ్చిన శ్రేయస్ అయ్యర్ (48) మరోసారి అద్భుత ఇన్నింగ్స్‌తో ఆదుకున్నాడు. అక్షర్ పటేల్ (29)తో కలిసి కీలక భాగస్వామ్యం నెలకొల్పిన అయ్యర్.. భారత్‌ను గట్టెక్కించాడు. 2 ఫోర్లు, 2 సిక్సర్లు బాదిన అయ్యర్ 62 బంతుల్లో 48 పరుగులు చేశాడు. అర్ధ సెంచరీ ముంగిట అయ్యర్ నిష్క్రమించినా.. కెఎల్ రాహుల్ (34 నాటౌట్), హార్దిక్ పాండ్య (18, 18 బంతుల్లో 1 ఫోర్, 1 సిక్స్), రవీంద్ర జడేజా (9 నాటౌట్, 6 బంతుల్లో 1 ఫోర్) లాంఛనం ముగించారు. కివీస్ స్పిన్నర్లు బ్రేస్‌వెల్, శాంట్నర్, రచిన్‌లు మెరిసినా.. కీలక పేసర్ మాట్ హెన్రీ లేకపోవటంతో భారత్‌పై ఒత్తిడి పెంచలేకపోయారు. 49 ఓవర్లలోనే 254 పరుగులు చేసిన భారత్ మూడోసారి చాంపియన్స్ ట్రోఫీ విజేతగా నిలిచింది.



**రోహిత్ దంచి కొట్టగా..**




రోహిత్ శర్మ (76) అర్ధ సెంచరీతో చెలరేగాడు. మిడిల్‌లో శ్రేయస్ అయ్యర్ (48, 62 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లు) అదరగొట్టగా.. కెఎల్ రాహుల్ (34 నాటౌట్, 33 బంతుల్లో 1 ఫోర్లు, 1 సిక్స్‌లు), అక్షర్ పటేల్ (29, 40 బంతుల్లో 1 ఫోర్, 1 సిక్స్) రాణించారు. బ్యాటర్లు సమిష్టిగా రాణించటంతో మరో 6 బంతులు ఉండగానే భారత్ లాంఛనం ముగించింది. అంతకుముందు స్పిన్నర్లు కుల్దీప్ యాదవ్ (2/40), వరుణ్ చక్రవర్తి (2/45) మాయ చేయగా న్యూజిలాండ్ 50 ఓవర్లలో 251/7 పరుగులే చేసింది. డార్లీ మిచెల్ (63, 101 బంతుల్లో 3 ఫోర్లు), మైకల్ బ్రేస్‌వెల్ (53 నాటౌట్, 40 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్‌లు) అర్ధ సెంచరీలతో మెరిశారు. గ్రూప్ దశలో భారత్ చేతిలో ఓడిన కివీస్‌కు అంతిమ పోరులోనూ భంగపాటు తప్పలేదు. 2021 ఐసీసీ ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ ఫైనల్లో భారత్‌ను ఓడించిన న్యూజిలాండ్‌పై రోహిత్‌సేన దుబాయ్‌లో ప్రతీకారం తీర్చుకుంది!.

## స్కోరు వివరాలు :

**న్యూజిలాండ్ ఇన్నింగ్స్ :** విల్ యంగ్ (ఎల్బీ) వరుణ్ 15, రచిన్ రవీంద్ర (బి) కుల్దీప్ 37, కేన్ విలియమ్సన్ (సి,బి) కుల్దీప్ 11, డార్లీ మిచెల్ (సి) రోహిత్ (బి) షమి 63, టామ్ లేథమ్ (ఎల్బీ) జడేజా 14, గ్లెన్ ఫిలిప్స్ (బి) వరుణ్ 34, మైకల్ బ్రేస్‌వెల్ నాటౌట్ 53, మిచెల్ శాంట్నర్ (రనౌట్) 8, నాథన్ స్మిత్ నాటౌట్ 0, ఎక్స్‌ట్రాలు :18, మొత్తం : (50 ఓవర్లలో 7 వికెట్లకు) 251.

వికెట్ల పతనం : 1-57, 2-69, 3-75, 4-108, 5-165, 6-211, 7-239.

బౌలింగ్ : మహ్మద్ షమి 9-0-74-1, హార్దిక్ పాండ్య 3-0-30-0, వరుణ్ చక్రవర్తి 10-0-45-2, కుల్దీప్ యాదవ్ 10-0-40-2, అక్షర్ పటేల్ 8-0-29-0, రవీంద్ర జడేజా 10-0-30-1.

**భారత్ ఇన్నింగ్స్ :** రోహిత్ శర్మ (స్టంప్డ్) లేథమ్ (బి) రచిన్ 76, శుభ్‌మన్ గిల్ (సి) ఫిలిప్స్ (బి) శాంట్నర్ 31, విరాట్ కోహ్లి (ఎల్బీ) బ్రేస్‌వెల్ 1, శ్రేయస్ అయ్యర్ (సి) రచిన్ (బి) శాంట్నర్ 48, అక్షర్ పటేల్ (సి) ఓరౌర్క్ (బి) బ్రేస్‌వెల్ 29, కెఎల్ రాహుల్ 34 నాటౌట్, హార్దిక్ పాండ్య (సి,బి) జెమీసన్ 19, రవీంద్ర జడేజా నాటౌట్ 9, ఎక్స్‌ట్రాలు : 8, మొత్తం : (49 ఓవర్లలో 6 వికెట్లకు) 254.

వికెట్ల పతనం : 1-105, 2-106, 3-122, 4-183, 5-203, 6-241.

బౌలింగ్ : కైల్ జెమీసన్ 5-0-24-1, విలియం ఓరౌర్క్ 7-0-56-0, నాథన్ స్మిత్ 2-0-22-0, మిచెల్ శాంట్నర్ 10-46-2, రచిన్ రవీంద్ర 10-1-47-1, మైకల్ బ్రేస్‌వెల్ 10-1-28-2, గ్లెన్ ఫిలిప్స్ 5-0-31-0.





## స్పిన్ మాయ

తొలుత బ్యాటింగ్ ఎంచుకున్న న్యూజిలాండ్‌ను భారత్ స్పిన్‌తో ఆడుకుంది. మిడిల్ (11-40) ఓవర్లలో ఏకంగా 30 ఓవర్ల పాటు స్పిన్నర్లను ప్రయోగించిన రోహిత్ శర్మ.. కివీస్ బ్యాటర్లకు ముకుతాడు వేశాడు. 180 బంతుల్లో 4 వికెట్లు కోల్పోయిన న్యూజిలాండ్ 104 పరుగులే చేసింది. వరుణ్ చక్రవర్తి, కుల్దీప్ యాదవ్, అక్షర్ పటేల్, రవీంద్ర జడేజాలు పిచ్ నుంచి లభించిన టర్న్‌తో బ్యాటర్లను తిప్పేశారు. కుల్దీప్ యాదవ్ వరుస ఓవర్లలో సెమీస్ సెంచరీ హీరోలు రచిన్ రవీంద్ర (37), కేన్ విలియమ్సన్ (11)ను అవుట్ చేసి కివీస్‌ను ఒత్తిడిలోకి నెట్టాడు. వరుణ్ పవర్ ప్లేలో విల్ యంగ్ (15), మిడిల్‌లో గ్లెన్ ఫిలిప్స్ (34)ను సాగనంపాడు. జడేజా సైతం లేథమ్ (14)ను మాయలో పడేశాడు. మిడిల్ ఓవర్లలో స్పిన్నర్లు అద్భుత ప్రదర్శన చేసి కివీస్‌ను కట్టడి చేశారు.

మెరిసిన డార్లీ, బ్రేస్‌వెల్టైటిల్ పోరులో న్యూజిలాండ్‌ను పవర్‌ప్లే, డెత్ ఓవర్ల పరుగులే రేసులో నిలిపాయి. ఓపెనర్ రచిన్ రవీంద్ర (37) ఆరంభంలో దూకుడుగా ఆడాడు. దీంతో తొలి పది ఓవర్లలో ఆ జట్టు 69 పరుగులు చేసింది. మిడిల్ ఓవర్లలో గ్లెన్ ఫిలిప్స్ (34) మెరువగా.. డార్లీ మిచెల్ (63) అర్ధ సెంచరీతో ఆదుకున్నాడు. ఒక్కో పరుగు జోడించిన మిచెల్ కెరీర్‌లో నెమ్మదైన అర్ధ సెంచరీ బాదాడు. స్పిన్‌ను ఎదుర్కొని 91 బంతుల్లో ఓ ఫోర్‌తో 50 పరుగుల మార్క్ చేరుకున్నాడు. 40 ఓవర్లలో 172/5తో కష్టాల్లో ఉన్న కివీస్‌ను ఆల్‌రౌండర్ మైకల్ బ్రేస్‌వెల్ (53 నాటౌట్) నిలబెట్టాడు. 3 ఫోర్లు, 2 సిక్సర్లతో చెలరేగిన బ్రేస్‌వెల్ డెత్ ఓవర్లలో కివీస్‌కు 79 పరుగులు అందించాడు. దీంతో ఆ జట్టు 50 ఓవర్లలో 251/7 పరుగుల మంచి స్కోరు చేయగల్గింది.



ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# ఆ రోజులు గుర్తొస్తే ఇప్పటికీ బాధేస్తుంది: చిరంజీవి



మహిళా దినోత్సవ సందర్భంగా మెగా ఫ్యామిలీ నుంచి మెగా ఉమెన్స్ పేరుతో ఓ స్పెషల్ ఇంటర్వ్యూ రిలీజైంది. ఈ ఇంటర్వ్యూలో తల్లి అంజనాదేవి, సోదరీమణులు, తమ్ముడు నాగబాబుతో కలిసి పాల్గొన్నారు మెగాస్టార్ చిరంజీవి. ఎంతో సరదాగా సాగిన ఈ ఇంటర్వ్యూలో పలు ఆసక్తికర విషయాలను బయటపెట్టింది మెగా ఫ్యామిలీ.

తన ఫ్యామిలీలో అందరికంటే తానే ఎక్కువ చలాకీగా ఉండేవాడినని చెప్పిన చిరూ, తనకు మూడేళ్ల వయసున్నప్పుడు ఆడుకోవడానికి రోడ్డు మీదకు వెళ్లిపోయి, తిరిగి ఎటు రావాలో అర్థం కాక రోడ్డు మీద ఏడ్చుకుంటూ కూర్చున్నానని, అక్కడున్న ఒకతను తనను చూసి కొలిమిలోకి తీసుకెళ్లి తన ఇంటికి కబురు పంపారని, తన తల్లి వచ్చేసరికి మొత్తం ఒళ్లంతా మసి పూసుకుని ఉండటంతో ఆమె గుర్తు పట్టలేకపోయి, వీడు మా అబ్బాయి కాదని వెళ్లిపోబోతూ డౌట్ తో వెనక్కి తిరిగి చూసి తనను గుర్తుపట్టి ఇంటికి తీసుకెళ్లి తనను తాళ్లతో కట్టేసిందని ఆ రోజుల్ని గుర్తు చేసుకున్నారు చిరూ.ఇప్పుడైతే తాము ఐదుగురుమే కానీ తన తల్లికి మరో ముగ్గురు బిడ్డలు ఉండేవారని, చిన్న వయసులోనే వాళ్లు చనిపోయారని, తమ తండ్రి ఉద్యోగంలో బిజీగా ఉంటే ఇంట్లో అన్ని పనులు తన తల్లే చక్కబెట్టుకునేదని, అప్పటినుంచే తల్లికి అన్ని పనుల్లో హెల్ప్ చేస్తూ ఉండేవాడినని చిరూ తెలిపారు. తాను ఆరో తరగతిలో ఉన్నప్పుడు తన సోదరి రమ అనారోగ్యానికి గురైందని, తల్లి, తాను కలిసి హాస్పిటల్ కు తీసుకెళ్తే రెండ్రోజులకు తను చనిపోయిందని, చేతుల్లో తనను ఇంటికి తీసుకెళ్లి, ఇరుగుపొరుగు సాయంతో అన్ని కార్యక్రమాలు పూర్తిచేశామని, తమ తండ్రి వచ్చేసరికి అంతా అయిపోయిందని, జీవితంలో ఆ క్షణాల్ని మర్చిపోలేనని, ఇప్పటికీ ఆ సంఘటన గుర్తొస్తే బాధేస్తుందని చిరూ అన్నారు.తన తండ్రి గురించి కూడా ఈ ఇంటర్వ్యూలో చిరూ గుర్తు చేసుకున్నారు. చిన్నప్పటి నుంచి తండ్రి తమకు ఫుల్ ఫ్రీడమ్ ఇచ్చారని, సినిమాల్లోకి వెళ్తా అని చెప్పినప్పుడు ఆయన భయపడ్డారు తప్పించి ఎప్పుడూ వద్దనలేదని, షూటింగ్స్ లో అలసిపోయి ఇంటికొచ్చినప్పుడు అమ్మలా తనను చేరదీస్తూ తనకు సపోర్ట్ గా ఉండేవారని చిరూ వెల్లడించారు.అయితే ఓసారి గూండా సినిమా షూటింగ్ కోసం ట్రైన్ సీక్వెన్స్ చేస్తున్నప్పుడు ఎందుకిలాంటివి చేస్తుంటావ్ అని తనపై కోప్పడ్డారని, ఏం కాదని తాను నచ్చజెప్పినప్పటికీ రేపు నీకొక కొడుకు పుట్టి, వాడు ఇలానే చేస్తే నా భయం నీకు అర్థమవుతుంది అనే వారని, మగధీర షూటింగ్ టైమ్ లో ఓ స్టంట్ చేస్తూ చరణ్ కిందపడినప్పుడు తన తండ్రి పడిన భయం అర్థమైందని చిరూ చెప్పారు.ఇదే ఇంటర్వ్యూలో చిరంజీవి తల్లి కుటుంబమంటే అందరూ కలిసి మెలిసి ఉండటమేనని, అందరూ ఒకరికొకరు తోడుగా ఉంటే చూడ్డానికి ఎంతో బావుంటుందని, ఈ రోజుల్లో మనుషుల మధ్య ప్రేమలు తక్కువయ్యాయి అనిపిస్తుందని అన్నారు. తమ ఇంట్లో పిల్లలతోనే కాకుండా కోడళ్లతో కూడా తనకు మంచి అనుబంధముందని, చిరంజీవి భార్య సురేఖ తనకు కోడలు కాదు కూతురని అంజనాదేవి అన్నారు.

# మైత్రి వారి 'కిస్ కిస్ కిస్సిక్'

అల్లు అర్జున్ హీరోగా రష్మిక మందన్న హీరోయిన్‌గా నటించిన 'పుష్ప 2' సినిమా గత ఏడాది డిసెంబర్‌లో ప్రేక్షకుల ముందుకు వచ్చి భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. దాదాపు రూ.2000 కోట్ల వసూళ్లు రాబట్టిన పుష్ప 2 సినిమాలోని కిస్ కిస్ కిస్సిక్ సాంగ్ ఏ స్థాయిలో హిట్ అయిందో అందరికీ తెల్సిందే. దేశ వ్యాప్తంగా పాట ఇంకా కూడా ట్రెండ్ అవుతూనే ఉంది. దేవి శ్రీ ప్రసాద్ సంగీతాన్ని అందించిన ఆ పాటకు మంచి స్పందన వచ్చింది. అంతే కాకుండా అల్లు అర్జున్, శ్రీలీల వేసిన డాన్స్ ఓ రేంజ్‌లో ఆకట్టుకుంది. కిస్సిక్ సాంగ్‌కి అంతర్జాతీయ స్థాయిలోనూ ఓ రేంజ్ రెస్పాన్స్ దక్కింది. ఇప్పుడు కిస్సిక్ సంగతి ఎందుకా అనుకుంటున్నారా... అసలు విషయం ఏంటంటే ఏదైనా పాట సూపర్ హిట్ అయినా, అందులోని పదాలు సూపర్ హిట్ అయినా ఆ లిరిక్స్‌ను సినిమా టైటిల్స్‌గా వినియోగించడం మనం చూస్తూనే ఉన్నాం. కిస్ కిస్ కిస్సిక్ అనే టైటిల్‌తో తెలుగు ప్రేక్షకుల ముందుకు ఒక సినిమా రాబోతుంది. బాలీవుడ్‌లో రూపొందిన 'పింటు కి పప్పీ' సినిమా ను తెలుగులో డబ్ చేయబోతున్నారు. గణేష్ ఆచార్య ఈ సినిమాకు ఒక నిర్మాతగా వ్యవహరించడం విశేషం. ఆయనతో మైత్రి మూవీ మేకర్స్‌కి ఉన్న సన్నిహిత్యం కారణంగానే తెలుగులో మైత్రి వారు ఈ సినిమాను విడుదల చేసేందుకు సిద్ధం అయ్యారు. హిందీలో యూత్ ఫుల్ ఎంటర్‌టైనర్‌గా రూపొందిన పింటు కి పప్పీ సినిమాను తెలుగులో భారీ ఎత్తున విడుదల చేసే విధంగా మైత్రి మూవీ మేకర్స్ ఏర్పాట్లు చేశారు. తెలుగు రాష్ట్రాల్లో మైత్రి పంపిణీ నెట్‌వర్క్ బాగానే ఉంది. కనుక ఎక్కువ థియేటర్‌లలో సినిమాను విడుదల చేసే అవకాశాలు ఉన్నాయి. వీ2ఎస్ ఎంటర్‌టైన్‌మెంట్, గణేష్ ఆచార్య మీడియా ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌లు సంయుక్తంగా నిర్మించిన పింటు కి పప్పీ సినిమా ట్రైలర్‌కి మంచి స్పందన వచ్చింది. యూత్ ఫుల్ ఎంటర్‌టైనర్‌గా ఈ సినిమాను రూపొందించారు. శివ్ హరే ఈ సినిమాకు దర్శకత్వం వహించాడు. హీరో ఎవరికి అయినా ముద్దు పెడితే వారికి వెంటనే పెళ్లి అవుతుంది. ఆ పాయింట్ చుట్టూ కథను తిప్పుతూ దర్శకుడు శివ్ హరే వినోదాత్మకంగా సినిమాను రూపొందించారు. సినిమాలోని సీరియస్ ఎలిమెంట్స్ సైతం ఆకట్టుకునే విధంగా ఉంటాయని మేకర్స్ అంటున్నారు. ఈమధ్య కాలంలో పెద్ద నిర్మాణ సంస్థలు విడుదల చేస్తున్న డబ్బింగ్ సినిమాలకు మంచి స్పందన దక్కుతుంది. అందుకే ఈ సినిమాకు తెలుగు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన దక్కనుంది. మార్చి 21న ఈ సినిమాను తెలుగులో అత్యధిక స్క్రీన్స్‌లో విడుదల చేసేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి.




# ఛావా.. మనోళ్లు కనెక్టవడం గొప్ప




ఛావా.. గత మూడు వారాలుగా ఇండియన్ బాక్సాఫీస్‌ను షేక్ చేస్తున్న సినిమా. హిందీ ఆడియన్స్ ఈ సినిమాకు మామూలుగా కనెక్ట్ కాలేదు. విక్కీ కౌశల్ అంటే మిడ్ రేంజ్ హీరో. అతడికి పెద్దగా మార్కెట్ లేదు. తన సినిమా వంద కోట్లు కలెక్ట్ చేస్తే గొప్ప అన్నట్లుండేది. అలాంటి 'ఛావా' ఐదొందల కోట్ల మార్కును అందుకోవడం అంటే మామూలు విషయం కాదు. దీన్ని బట్టే 'ఛావా' ఏ స్థాయి సక్సెస్ అన్నది అర్థం చేసుకోవచ్చు. ఐతే ఛత్రపతి శివాజీ తనయుడు శంభాజీ మహారాజ్ కథ కావడం.. తన కథను ఎంతో భావోద్వేగభరితంగా తెరకెక్కించడంతో మహారాష్ట్ర ప్రజలు ఈ సినిమా చూసి ఎంతో ఎమోషనల్ అయిపోయారు. వారితో పాటు ఉత్తరాది జనాలు కూడా సినిమాతో బాగా కనెక్ట్ అయ్యారు. శివాజీ పేరు చెబితే మరాఠీయులు మామూలుగానే ఊగిపోతారు. ఆయన తనయుడి కథను కూడా అంతే పకడ్బందీగా రూపొందించడం.. తన వీరత్వాన్ని, చావు కళ్ల ముందుండగా కూడా తలవంచని పౌరుషాన్ని గొప్పగా చూపించడంతో సినిమా చూస్తూ కదిలిపోయారు.ఐతే 'ఛావా' తెలుగు రాష్ట్రాల్లో కూడా మంచి ఓపెనింగ్స్ తెచ్చుకోవడం ట్రేడ్ వర్గాలను ఆశ్చర్యపరుస్తోంది. ఈ చిత్రాన్ని తెలుగులో గీతా ఆర్ట్స్ సంస్థ రిలీజ్ చేసింది. వాళ్లు దీనికి పెద్దగా పబ్లిసిటీ చేసింది లేదు. అయినా సరే సినిమాకు తొలి రోజే రూ.3 కోట్ల మేర వసూళ్లు వచ్చాయి. ఆ తర్వాత కూడా సినిమా బాక్సాఫీస్ దగ్గర బలంగా నిలుస్తోంది. వీకెండ్లో ఈ సినిమా మిడ్ రేంజ్ తెలుగు సినిమాల రేంజిలో ప్రేక్షకులను థియేటర్లకు రప్పిస్తుండడం విశేషం. శివాజీ తనయుడి కథ కాబట్టి మహారాష్ట్ర వాళ్లు, ఉత్తరాది జనాలు ఈ సినిమాకు అంతగా కనెక్ట్ కావడంలో ఆశ్చర్యం లేదు కానీ.. తెలుగు ప్రేక్షకులు సైతం ఈ సినిమాను ఇంతగా ఆదరిస్తున్నారంటే విశేషమే. దీన్ని బట్టి 'ఛావా' ఎవరి కథ అన్నది పక్కన పెడితే.. అదొక పకడ్బందీ సినిమా అన్నది అర్థమవుతుంది. మన వాళ్లకు పరిచయం లేని వ్యక్తి కథ అయినా సరే.. ఆ పాత్రను తెర మీద చూపించిన విధానంతో మనవాళ్లు కనెక్ట్ అయ్యారు. ఆ పాత్ర హిందీ ప్రేక్షకుల స్థాయిలో కాకపోయినా బాగానే ఓన్ చేసుకుంటున్నారు. చారిత్రక నేపథ్యం ఉన్న వాస్తవ గాథలకు కొంచెం ఫిక్షన్ జోడించి పకడ్బందీగా తీస్తే భాషా భేదం లేకుండా ప్రేక్షకులు మెచ్చుతారనడానికి ఇది ఉదాహరణ.

# పుష్ప 2 కావేరి.. చీరలో అందాల మెరుపులా..



'పుష్ప 2' సినిమా విజయం సాధించడంతో అందులోని ప్రతి పాత్రకు ప్రత్యేకమైన గుర్తింపు వచ్చింది. అల్లు అర్జున్, సుకుమార్ కాంబినేషన్‌లో రూపొందిన ఈ సినిమా బ్లాక్‌బస్టర్ హిట్ గా నిలిచింది. ఇందులో 'కావేరి' పాత్రలో నటించిన పావని కరణం ఎంతో గుర్తింపు తెచ్చుకుంది. ప్రస్తుతం ఈ బ్యూటీ తన ఫోటోషూట్‌లతో సోషల్ మీడియాలో హాట్ టాపిక్ అవుతోంది. ఎప్పుడూ సింపుల్ లుక్‌లో కనిపించే పావని, తాజాగా స్టైలిష్ ట్రెడిషనల్ లుక్‌లో మెరిసిపోతూ కుర్రాళ్ల గుండెల్లో దడ పుట్టిస్తోంది.

సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే పావని, తాజాగా గోల్డెన్ శారీలో దిగిన ఫోటోలను షేర్ చేసింది. ప్రాముఖ్యమైన అవార్డు షో కోసం స్టైలింగ్ అన్ని స్వయంగా చేసుకున్నానని తెలిపింది. ఆమె కర్లీ హెయిర్, మినిమల్ మేకప్, జ్యువెలరీతో ఓ రాయల్టీ ఫీల్‌ను తీసుకువచ్చింది. సింప్లిసిటీ లో ఉండే అందాన్ని మరోసారి నిరూపించిన ఈ లుక్స్, నెటిజన్లను మాయ చేస్తున్నాయి. న్యెట్ లైట్స్ లో ఆమె ఫోజ్ చేసిన ఫోటోలు హాట్ టాపిక్ గా మారాయి. పావని కరణం కెరీర్ విషయానికొస్తే, ఆమె 'పరేషాన్' సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకుంది. "సమోసా తింటావా శిరీష?" అనే డైలాగ్ ఎంత పాపులర్ అయిందో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. చిన్నా చితకా సినిమాల్లో నటించిన ఈ అమ్మడు, 'పుష్ప 2'లో కీలక పాత్ర పోషించడం ఆమె కెరీర్‌లో టర్నింగ్ పాయింట్ అయ్యింది. పుష్ప రాజ్ అన్నయ్య కూతురుగా 'కావేరి' పాత్రలో నటించి ప్రేక్షకుల మనసులు దోచుకుంది. ఆ సినిమాలో తన నటన ఎంత బలమైనదో ఇప్పుడు ఈ ఫోటోషూట్‌లోనూ తన గ్లామర్‌తో మరోసారి నిరూపిస్తోంది.సాధారణంగా నటీనటులు వెస్ట్రన్ లుక్స్‌లో హాట్ ఫోటోషూట్‌లు చేస్తుంటారు. కానీ పావని ట్రెడిషనల్ లుక్‌లోనూ అందాన్ని చాటుకోవచ్చు అని ప్రూవ్ చేసింది. ఎప్పుడూ మోడరన్ లుక్‌లో కాకుండా, సింప్లిసిటీ లోనూ ఎంత అద్భుతంగా మెరిసిపోవచ్చో ఈ ఫోటోలు చెబుతున్నాయి. అంతే కాకుండా అవార్డును పట్టుకుని ఇచ్చిన పోజులు ఆమె కెరీర్ టర్నింగ్ పాయింట్ లా నిలిచేలా ఉన్నాయి. త్వరలో పావని మరిన్ని వెబ్ సిరీస్‌లు, సినిమాల్లో నటించే అవకాశం ఉందని టాక్ నడుస్తోంది.

# అర్జున్ సన్నాఫ్ వైజయంతి

%నందమూరి కళ్యాణ్ రామ్ మోస్ట్ ఎవైటెడ్ యాక్షన్ థ్రిల్లర్ 'ఎన్‌కెఆర్21'లో విజయశాంతి ఐపిఎస్ ఆఫీసర్‌గా పవర్‌ఫుల్ పాత్రలో నటిస్తున్నారు. ప్రదీప్ చిలుకూరి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని అశోక క్రియేషన్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ బ్యానర్లపై అశోక్ వర్ధన్ ముప్పా, సునీల్ బలుసు భారీ స్థాయిలో నిర్మిస్తున్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా మేకర్స్ మూవీ టైటిల్‌ను 'అర్జున్ సన్నాఫ్ వైజయంతి'గా తెలియజేస్తూ అద్భుతమైన ఫస్ట్ లుక్ పోస్టర్ రిలీజ్ చేశారు.ఈ పోస్టర్ కళ్యాణ్ రామ్, విజయశాంతి పాత్రలని ఇంటెన్స్ డైనమిక్‌గా చూపిస్తోంది. మండుతున్న జ్వాలల మధ్య వారు దృఢ సంకల్పంతో నడుస్తున్నట్లు కనిపిస్తున్నారు. కళ్యాణ్ రామ్ పవర్‌ఫుల్‌గా, విజయశాంతి ఖాకీ దుస్తులలో కనిపించారు. టైటిల్, ఫస్ట్ లుక్ అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ సినిమాలో సాయి మంజ్రేకర్ హీరోయిన్. సోహైల్ ఖాన్ విలన్ పాత్రలో నటిస్తున్నారు. ఈ సినిమాకు అద్భుతమైన విజువల్స్‌ను సినిమాటోగ్రాఫర్ రామ్ ప్రసాద్ అందించగా, అజనీష్ లోక్‌నాథ్ సంగీతం సమకూర్చారు. సినిమా ఇప్పటికే టాకీ పార్ట్ పూర్తి చేసుకుంది. మిగిలిన పార్ట్‌లు పూర్తయ్యాక, రిలీజ్ డేట్‌ని ప్రకటించడానికి మేకర్స్ సిద్ధంగా ఉన్నారు.




Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613